
# వైద్య నారాయణం



ఆరోగ్య సమాచార స్రవంతి | చీఫ్ పేట్రన్ డా॥ పి. సింధూర | సంపుటి : 04 | సంచిక : 06 | జనవరి- 2017 | అసోసియేట్ ఎడిటర్ : సి.హెచ్. భాస్కర్ రెడ్డి | వెల: అమూల్యం

## నారాయణ లో అత్యంత అధునాతన సూపర్ స్లిమ్ ఎండోస్కోప్ పరికరం

ఆంధ్రప్రదేశ్ కే తలమానికమైన నారాయణ హాస్పిటల్‌లో అత్యంత అధునాతన సౌకర్యంతో కూడిన ఒలంపస్ 190 సిరీస్ పేరు గలిగిన అతి సన్నని (5mm ) Banding తో కూడిన సూపర్ స్లిమ్ ఎండోస్కోప్ పరికరంఉంది. High Resulution తో కూడి Nanometry పరిధిలో కూడా ఖచ్చితమైన వ్యాధి నిర్ధారణ చేయగలిగిన ఎండోస్కోపిక్ అల్ట్రా సౌండ్ పరికరాలను ఆంధ్రప్రదేశ్‌లోనే మొదటిసారిగా నారాయణ ఆసుపత్రిలో ప్రారంభించారు. సూపర్ స్లిమ్ ఎండోస్కోపి పరికరం రోగికి ఎలాంటి ఇబ్బంది లేకుండా నోటి ద్వారా ప్రవేశపెట్టి అన్న వాహికకు గానీ, పొట్టలోని పేగులకు గానీ ఎలాంటి క్యాన్సర్ లక్షణాలు ఉన్నా కూడా మొట్టమొదటి దశలోనే నిర్ధారిస్తుంది. మామూలు ఎండోస్కోపి పరికరం అయితే 10 mm పరిమాణం కలిగి ఉండడం వలన రోగికి చాలా ఇబ్బందులు కలిగేవి. ఈ అధునాతన పరికరం ద్వారా రోగికి ఎటువంటి ఇబ్బంది ఉండదు. high Resulution Nano metry పరికరం : ఇది చాలా అత్యంత అధునాతన పరికరం. దీనిద్వారా పొట్టలోని వ్యాధులను, పిత్తాశయరాళ్లను (గాల్ స్టోన్స్) క్లోమగ్రంధి (పాంక్రియాస్) వ్యాధులను, క్యాన్సర్ వ్యాధులను ఈ పరికరం ద్వారా ఖచ్చితమైన వ్యాధి నిర్ధారణ చేసి చికిత్స కూడా చేయవచ్చు. నారాయణ విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ పునీత్ గారు ఈ అత్యంత అధునాతన పరికరాలను [illegible] హాస్పిటల్‌లో [illegible] విశాలమైన, అన్ని వసతులతో కూడినఎండోస్కోపిక్ సూట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ పునీత్‌గారు మాట్లాడుతూ ఇప్పటికే నారాయణ హాస్పిటల్ ప్రాంతీయ వైద్య కేంద్రంగా పేరు పొందింది. దీన్ని మరింత గొప్పగా మార్చేందుకు దేశంలోని పెద్ద నగరాలలో తప్ప మరెక్కడాలేని అధునాతన యంత్ర పరికరాలను ఇక్కడ ఏర్పాటు చేశామని తెలిపారు.



అధునాతన సూపర్ స్లిమ్ ఎండోస్కోపిక్ పరికరాలను ప్రారంభించిన నారాయణ విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ పునీత్ గారు, ప్రక్కనే ఇన్‌చార్జ్ మెడికల్ సూపరింటెండెంట్ డా॥ శ్రీరామ్ సతీష్, డా॥ విజయమోహన్ రెడ్డి, పరికరాల పనితీరును వివరిస్తున్న గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డా॥ ఎం.జి. శ్రీనివాస్.

మిగతా 2వ పేజిలో...

## వైద్య వృత్తిలో ఆకస్మిక విపత్తులపై జాతీయ సదస్సు

నారాయణ నర్సింగ్ కళాశాల ఆధ్వర్యంలో వైద్య వృత్తిలో ఎదురయ్యే ఆకస్మిక విపత్తులపై జాతీయసదస్సు జరిగింది. దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రత్యేక ఆహ్వానితులు, దేశంలోని వివిధ కళాశాలల ప్రతినిధులు హాజరయ్యారు. ముఖ్య అతిధులుగా సింహపురి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ డా॥ పి. వీరయ్య పాల్గొన్నారు. నర్సింగ్ కళాశాల డీన్ డా॥ పి. ఇందిర సదస్సులో ముఖ్య లక్ష్యాలు, వైద్య కేంద్రాలలో పేషంట్ల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు. గౌరవ అతిథిగా విచ్చేసిన జెనీవా ఏజీసీ ఫెలో డా॥ రాధాసైని క్యాన్సర్ విభాగంలో వైద్య వృత్తికి ఎదురయ్యే ప్రమాదాల గురించి ప్రసంగించారు. జోధ్‌పూర్ ఎయిమ్స్ నుంచి వచ్చిన డా॥ కనిక కేశల్ అత్యవసర విభాగంలో వైద్య వృత్తికి ఎదురయ్యే ప్రమాదాల గురించి, ట్రయేజ్‌ను గురించి ప్రసంగించారు. పనిచేసే ప్రదేశంలో జరిగే ప్రమాదాల గురించి వైద్య విద్యా కళాశాలల వైద్య శాస్త్ర సాంకేతిక ప్రచురణల గురించి పెథాలజీ ప్రొఫెసర్ డా॥ సంజయ్ కుమార్ ప్రసంగించారు. రైట్ కళాశాల ప్రిన్సిపల్ విజయ్ కుమార్ ప్రసంగిస్తూ మానసిక వైద్య వృత్తిలో కలిగే ప్రమాదాల గురించి మాట్లాడారు.

మిగతా 2వ పేజిలో...




ప్రజ్వలనతో సదస్సును ప్రారంభించిన డా॥ రాధాసైని, ప్రక్కనే నర్సింగ్ డీన్ డా॥ ఎస్. ఇందిరా ఇతర ప్రముఖులు

2లో సొంత వైద్యం దుష్పరిణామాలు

3లో చిన్నమెదడులో అరుదైన పెద్ద కణితికి శస్త్రచికిత్స

4లో డీహైడ్రేషన్ అంటే ఏమిటి?

5లో గుండె పెరిగితే ?

6లో వైద్య ఆచార్య డా॥ మెండ్రెడ్డి ఆనందరెడ్డి

# చిన్నమెదడులో అరుదైన పెద్ద కణితికి శస్త్రచికిత్స

## ఫలించిన నారాయణ న్యూరోసర్జన్ల కృషి



విలేకర్లకు వివరాలను వెల్లడిస్తున్న డా॥ విజయమోహన్ రెడ్డి, డా॥ శ్రీరామ్ సతీష్, డా॥ సాయికిరణ్, డా॥ కిరణ్ కుమార్ మధ్యలో రోగి నాగేంద్రమ్మ

చిన్న మెదడులో అరుదైన పెద్ద కణితికి (3×4 సెం.మీ) విజయవంతంగా శస్త్రచికిత్సను చేసి నారాయణ న్యూరోసర్జన్‌లు తమ ఘనతను మరోసారి చాటుకున్నారు. నెల్లూరు జిల్లా బిట్రగుంటకు చెందిన నాగేంద్రమ్మ (45) అనే మహిళ ఏడు నెలలుగా తీవ్రమైన తలనొప్పితో బాధపడుతూ వివిధ ప్రాంతాల లోని వైద్యులను సంప్రదించి నా ఫలితం లేకపోగా తలనొప్పి మరీ తీవ్రమైంది. ఈ పరిస్థితుల్లో నారాయణ హాస్పిటల్ లోని సీనియర్ న్యూరోసర్జన్ డా॥ సాయికిరణ్ ని సంప్రదించారు. నారాయణ హాస్పిటల్‌లో మాత్రమే అందుబాటులో గల 3టెస్లా ఎం.ఆర్.ఐ పరికరం ద్వారా చిన్నమెదడులో ఉన్న పెద్ద కణితిని (సాలిడ్ సెరిబెల్లార్ హిమాంజియో బ్లాస్టోమా)అయిన గుర్తించారు. చిన్న మెదడులోని ఈ కణితిని తొలగించేందుకు శస్త్రచికిత్స అవసరమని తేల్చారు. శస్త్రచికిత్స సమయంలో తీవ్రమైన రక్తస్రావం జరిగి ప్రాణాపాయం కూడా ఉండే అవకాశం ఉన్నందున రోగి తరఫున బంధువుల సమ్మతితో ఈ శస్త్రచికిత్స చేసేందుకు డా॥ సాయికిరణ్, డా॥ వి.ఎ కిరణ్ కుమార్, న్యూరో అనస్థటిస్ట్ డా॥ అనిల్ బృందం సుమారు 12 గంటలకు పైగా శ్రమించి ఈ శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తిచేసింది. ఈ శస్త్రచికిత్స విధానంలో డాక్టర్ల నైపుణ్యత తోపాటు ప్రత్యేకమైన పరికరాలు నారాయణ హాస్పిటల్ లో అందుబాటులో ఉండడంవలన ఈ శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తిచేశామని డా॥ సాయికిరణ్ తెలిపారు.

ఇలాంటి శస్త్రచికిత్సలు దేశంలోనే అరుదుగాను, పెద్ద నగరాల్లో మాత్రమే నిర్వహిస్తారని డా॥ సాయికిరణ్ తెలిపారు. ఈ శస్త్రచికిత్స న్యూరో సర్జరీ విభాగంలోని అత్యంత ఖరీదైన శస్త్రచికిత్సలలో ఒకటని చెప్పారు. ఈ శస్త్రచికిత్సను డా॥ ఎన్.టి.ఆర్. వైద్య సేవా పథకం సహాయంతో, నారాయణ హాస్పిటల్ యాజమాన్యం సహకారంతో పూర్తిగా ఉచితంగా చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ ఇన్‌ఛార్జి మెడికల్ సూపరింటెండెంట్ డా॥ శ్రీరాం సతీష్ మాట్లాడుతూ ఐదారు నెలలుగా నారాయణ న్యూరో సర్జరీ విభాగం డా॥ సాయికిరణ్, వారి బృందం ప్రపంచస్థాయి ప్రమాణాలతో వైద్య చికిత్సలు నిర్వహిస్తూ నారాయణ న్యూరోసర్జరీ విభాగానికి ఒక ప్రత్యేకతను తీసుకు వచ్చారన్నారు. ఈ సందర్భంగా ఆయన డా॥ సాయికిరణ్ బృందాన్ని నారాయణ హాస్పిటల్ యాజమాన్యం తరఫున ప్రత్యేకంగా అభినందించారు. ప్రపంచస్థాయి వైద్య నిపుణుల ద్వారా ఇలాంటి అరుదైన, ఖరీదైన శస్త్రచికిత్సలు చేయడానికి అవసరమయ్యే ప్రత్యేక పరికరాలు సామాన్యుడికి కూడా ఒక్క నారాయణలో మాత్రమే అందుబాటులో ఉన్నాయని సీఈవో డా॥ విజయ మోహన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం భాస్కర్ రెడ్డి, మార్కెటింగ్ హెడ్ కె. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ హాస్పిటల్‌లో మెదడులో క్లిష్టమైన ఎన్యూరిజంకు శస్త్రచికిత్స

శస్త్ర విజయాలు



విలేకర్లకు వివరాలను వెల్లడిస్తున్న డా॥ విజయమోహన్ రెడ్డి, డా॥ శ్రీరామ్ సతీష్, డా॥ సాయికిరణ్, డా॥ కిరణ్ కుమార్ మధ్యలో రోగి షేక్ బీబి

## న్యూరోసర్జరీ విభాగం డాక్టర్ల ఘనత

ప్రకాశం జిల్లా కందుకూరుకు చెందిన షేక్ బీబి (54) అనే మహిళకు అకస్మాత్తుగా తీవ్రమైన తలనొప్పి వచ్చింది. డాక్టర్లను సంప్రదించారు. వారు పరీక్షలు చేసి బ్రెయిన్ లో రక్తస్రావం (సబ్‌ఎరక్‌నాయిడ్ హిమరేజ్) వలన వచ్చిన తలనొప్పిగా గుర్తించారు. చికిత్స నిమిత్తం నారాయణ న్యూరో సర్జరీ విభాగానికి [illegible]. నారాయణ ఆసుపత్రిలోని ప్రముఖ న్యూరో సర్జన్ డా॥ సాయి కిరణ్ ఆమెకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించారు. [illegible] రక్తనాళంలో ఏర్పడిన ఎన్యూరిజం వలన రక్తస్రావం [illegible] నిర్ధారించారు. విజయవంతంగా శస్త్రచికిత్స చేసి ఎన్యూరిజంను క్లిప్ చేశారు. ఈ సందర్భంగా డా॥ సాయికిరణ్ మాట్లాడుతూ క్లిష్టమైన [illegible] ఎన్యూరిజంను విజయవంతంగా క్లిప్ చేశామని, పేషెంట్ పూర్తిగా కోలుకున్నాదని తెలిపారు. హై ఎండ్ ఆపరేటివ్ మైక్రోస్కోప్ (Leica OH6), న్యూరో వ్యాస్కులార్ డాప్లర్ వంటి అధునాతన పరికరాలు నారాయణ హాస్పిటల్ లో అందుబాటులో ఉండడం వలన ఈ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించగలిగామని తెలిపారు. ఇంట్రా ఆపరేటివ్, ఇండో సైయనిన్ గ్రీన్ వీడియో యాంజియోగ్రఫీ సదుపాయం అందుబాటులో ఉండడం వలన శస్త్రచికిత్స విజయవంతంగా అయినట్టు ఆపరేషన్ జరిగే సమయంలోనే నిర్ధారించామని తెలిపారు. ఇన్‌చార్జి మెడికల్ సూపరింటెండెంట్ డా॥ శ్రీరాంసతీష్, సీఈవో డా॥ విజయ మోహన్ రెడ్డి లు మాట్లాడుతూ ఈ పేషంట్‌కి క్లిష్టమైన శస్త్రచికిత్సను డా॥ ఎన్‌టీఆర్ ఆరోగ్యసేవా పథకం ద్వారా పూర్తిగా ఉచితంగా అందించామన్నారు. ఈ ప్రాంత ప్రజలు ఎన్యూరిజం క్లిప్పింగ్ వంటి క్లిష్టమైన ఖరీదైన మెదడు ఆపరేషన్‌ల కోసం ఇంతకు ముందు చెన్నై, హైదరాబాద్ వంటి మహా నగరాలకు వెళ్లవలసి వచ్చేదని, ఇలాంటి క్లిష్టమైన శస్త్రచికిత్సకు 4 నుంచి 8 లక్షల వరకు ఖర్చు అవుతుందని తెలిపారు. ఇలాంటి ప్రపంచ స్థాయి వైద్యసేవలు నెల్లూరు, చుట్టుపక్కల జిల్లాల ప్రజలందరికీ అందించాలన్న సంకల్పంతో అత్యంత ఖరీదైన అధునాతన వైద్య పరికరాలను న్యూరో సర్జరీ విభాగంలో అందుబాటులో ఉంచామని, అనుభవజ్ఞులైన డాక్టర్ల బృందం నారాయణ లో ఉన్నందున ఇటువంటి క్లిష్టమైన ఆపరేషన్లకు మెట్రోపాలిటన్ నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జి మెడికల్ సూపరింటెండెంట్ డా॥ శ్రీరాంసతీష్, సీఈవో డా॥ విజయ మోహన్ రెడ్డి, న్యూరోసర్జరీ డాక్టర్లు డా॥ సాయి కిరణ్, డా॥ అమిత్ అగర్వాల్, డా॥ వి.ఎ. కిరణ్ కుమార్, న్యూరో అనస్థిటిస్ట్ డా॥ అనిల్‌హాస్పిటల్, ఏజీఎం భాస్కర్ రెడ్డి, మార్కెటింగ్ హెడ్ కె. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




# వైద్య ఆచార్య



| | | |
|---|---|---|
| పేరు: | | డా॥ మెండ్రెడ్డి ఆనంద రెడ్డి |
| స్వస్థలం | : | గుంటూరు |
| ఎంబీబీఎస్ | : | గుంటూరు మెడికల్ కాలేజి, గుంటూరు (2000) |
| ఎం.డి | : | ఆంధ్ర మెడికల్ కాలేజి, విశాఖపట్నం (2009) |
| అవార్డులు | : | 2011 ఉత్తమ పీజి విద్యార్థి అవార్డు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ద్వారా |
| ప్రత్యేకతలు | : | డీ - అడిక్షన్, కౌన్సిలింగ్ |
| అనుభవం | : | అసిస్టెంట్ ప్రొఫెసర్ గా కాటూరి మెడికల్ కాలేజి లో నాలుగేళ్లు |
| ప్రస్తుతం | : | సైకియాట్రి విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా నారాయణ మెడికల్ కాలేజి ఆసుపత్రి, నెల్లూరు లో. |
| ప్రచురణ | : | పలు జాతీయ, అంతర్జాతీయ వైద్య పత్రికల్లో 10కి పైగా ప్రచురణలు. |
| సభ్యత్వం | : | IMA, IPS జీవితకాల సభ్యత్వాలు |
| హాబీలు | : | ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనటం, నిద్రపోవడం. |
| నినాదం | : | "మానసిక ఒత్తిడి, ఈర్ష్య, అసూయలు లేని సమాజాన్ని తయారు చేయటానికి ప్రయత్నం". |

# నారాయణ వైద్యశాలలోని విభాగాలు



నారాయణ వైద్యశాలలో ఏ వ్యాధికైనా చికిత్స చేసేందుకు ఒక విభాగం ఉంది. ఇక్కడ నిపుణులైన వైద్యులు ఉన్నారు. ఆయా విభాగాల వివరాలివి.

పడకలు : 1,280 ప్రత్యేక విభాగాలు : 22

ఇంటెన్సివ్ కేర్ పడకలు : 200 ఆపరేషన్ థియేటర్లు : 23

బ్లడ్ బ్యాంకు, 24 గంటల ఎమర్జెన్సీ,
ఐసీయూ ఆన్ వీల్స్ అంబులెన్స్, స్పెషల్, డీలక్స్ రూములు
దేశంలోనే ప్రఖ్యాతి గాంచిన క్యాష్‌లెస్ ఇన్సూరెన్స్ సదుపాయాలు

## స్పెషాలిటీలు

1) సాధారణ వ్యాధులు 2) శస్త్ర చికిత్సలు 3) కీళ్లు, ఎముకల చికిత్స 4) అత్యవసర చికిత్స 5) కాన్పులు మరియు గర్భకోశ వ్యాధులు 6) చిన్నపిల్లల వ్యాధులు 7) కంటి వ్యాధులు 8) శ్వాసకోశ వ్యాధులు 9) చెవి, ముక్కు, గొంతు వ్యాధులు 10) చర్మ వ్యాధులు 11) మానసిక వ్యాధులు 12) దంత వ్యాధులు

## సంప్రదించవలసిన అధికారులు

డాక్టర్ జి.సుబ్రహ్మణ్యం, (డైరెక్టర్),
డాక్టర్ ఎస్. విజయ్‌కుమార్ (కో-ఆర్డినేటర్),
డాక్టర్ విజయమోహన్‌రెడ్డి చెన్నారెడ్డి (చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్)
డాక్టర్ శ్రీరామ్ సతీష్ (ఇన్‌ఛార్జి మెడికల్ సూపరింటెండెంట్)
డాక్టర్ కె.ఎస్.వి.కె. సుబ్బారావు, (హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్),
డాక్టర్ డి. రామ్మోహన్, (అడిషనల్ మెడికల్ సూపరింటెండెంట్),
సిహెచ్ భాస్కర్‌రెడ్డి (ఎ.జి.ఎం),

## సూపర్ స్పెషాలిటీలు

1) గుండె సంబంధిత వ్యాధులు 2) గుండె శస్త్రచికిత్సలు 3) మెదడు నరాల చికిత్సలు 4) మెదడు, వెన్నుముక శస్త్రచికిత్సలు 5) కిడ్నీ వ్యాధులు, 6) మూత్రనాళాలు, మూత్రకోశ శస్త్రచికిత్స 7) ఎండో క్రినాలజి 8) ఉదరకోశ వ్యాధులు 9) ఉదరకోశ శస్త్రచికిత్సలు 10) ప్లాస్టిక్ సర్జరి